www.apteachers.in

రాజీవ్ విద్యామిషన్, ఆంధ్రప్రదేశ్
సంగ్రహణాత్మక మదింపు / సమ్మేటివ్ అసెస్‌మెంట్
మాదిరి ప్రశ్నాపత్రం

సమయం : 2 ½ గం॥

విద్యార్థి పేరు : .....

విషయం : సామాన్యశాస్త్రం

రోల్ నెంబర్ : .....

తరగతి : 6వ తరగతి

విద్యాప్రమాణం	వి.ప్ర- I	వి.ప్ర- II	వి.ప్ర- III	వి.ప్ర- IV	వి.ప్ర- V	వి.ప్ర- VI	వి.ప్ర- VII	మొత్తం గ్రేడు
గ్రేడు								

I. విషయావగాహన

1. కింది ఆహార పదార్థాలకు ఏఏ దినుసులు అవసరమో వ్రాయండి.

   ఎ. కొబ్బరి పచ్చడి బి. బిర్యాని సి. జిలేబి

2. కుక్కకూ, కోడికి ఉండే కాళ్ళను, గోళ్ళను పోల్చండి? అవి వేరుగా ఉండడానికి గల కారణాలు ఏమై ఉండవచ్చునో తెలపండి.

3. కింది పదార్థాలతో తయారైన వస్తువులను, ఒక్కొక్క దానికి రెండు చొప్పున ఉదాహరణలు రాయండి?

   ఎ. గాజు బి. లోహం సి. ప్లాస్టిక్ డి. చెక్క

4. వివిధ ఆవాసాలలో నివసించే జంతువులు, పక్షులు, కీటకాల పేర్లను పట్టిక రూపంలో వ్రాయండి.

క్ర.సం.	ఆవాసం	నివసించే జంతువు	పక్షులు	కీటకాలు
1	చెట్లు			
2	కొలను			
3				
4				
5				

5. టీ డికాక్షన్ నుండి టీ పొడిని వేరు చేసే విధానాన్ని వివరించండి?

www.apteachers.in

www.apteachers.in

II. ప్రశ్నించటం, పరికల్పనలు చేయటం

1. ప్రకృతిలో సాంద్రీకరణం అనే ప్రక్రియ జరుగకపోతే జలచక్రంలో ఏఏ మార్పులు కలిగే అవకాశాలు ఉన్నాయో ఊహించి వ్రాయండి?
2. మనం వాడే విషపూరిత క్రిమిసంహారక మందుల ప్రభావం వల్ల "కప్పలు" అన్ని చనిపోతే ఆహారపు గొలుసులో ఏఏ మార్పులు కలుగుతాయో ఊహించి వ్రాయండి.
3. భూమి ఒక పెద్ద అయస్కాంతం అని ఎలా చెప్పగలవు?

III. ప్రయోగాలు - క్షేత్ర పరిశీలనలు

1. ఉపాధ్యాయుడు నిర్ధారిత సిలబస్ నందు నుండి చేయించిన ప్రయోగాలు / పరిశీలనల ప్రకారం విద్యార్థులు పాల్గొన్న తీరు బట్టి వారి వారి ప్రగతిని మదింపు చేసి గ్రేడ్ ఇవ్వాలి.

IV. సమాచారసేకరణ - ప్రాజెక్టు పనులు

1. మీ పరిసరాలలో లభించే కొన్ని వస్తువుల జాబితాను వ్రాసి వాటిని పారదర్శక, అపారదర్శక, పాక్షిక పారదర్శక పదార్థాలుగా వర్గీకరిస్తూ పట్టిక రూపంలో వ్రాయండి.

V. బొమ్మలు గీయడం - నమూనాలు తయారు చేయటం

1. కింద నీయబడిన ఆకారాలలో ఉన్న అయస్కాంతాల బొమ్మలను గీయండి.

   ఎ. దండయస్కాంతం బి. వలయాకార అయస్కాంతం
   సి. బిళ్ళ అయస్కాంతం డి. గుఱ్ఱపునాడా అయస్కాంతం

VI. సౌందర్యాత్మక స్పృహ - విలువలు ప్రశంస

1. బజారులో వివిధ రకాల ఆహార పదార్థాల పాకెట్లనుకొనే సందర్భంలో నీవు తీసుకునే జాగ్రత్తలను వ్రాయుము.
2. తోటలో ఉన్న రకరకాల చెట్లను చూసి మీ మిత్రుడు "తోట ఒక అద్భుతమైన ఆవాసం" అని చెప్పాడు. అతను అలా ఎందుకు చెప్పి ఉంటాడో తెల్పండి?
3. ప్రకృతిలో వర్షం కురవటం ఒక గొప్ప అద్భుతమని హర్ష అభివర్ణించాడు. నీవైతే ఎలా వ్యక్తం చేస్తావు.

VII. జీవ వైవిధ్యం - నిజజీవిత అన్వయం

1. "పెంపుడు జంతువులు మన పట్ల ప్రేమను ప్రదర్శిస్తాయి" అని సాగర్ చెప్పాడు. ఈ వాక్యాన్ని నీవు ఎలా సమర్థిస్తావు?
2. "కొన్ని పదార్థాలకు నీటిలో తేలే / మునిగే లక్షణం ఉంటుంది" దీన్ని నీవు ఎలా వినియోగించుకుంటావు?
3. "ఆవాసాలను కాపాడటం మన అందరి కర్తవ్యం" అని చెప్పడానికి నీవు ఏమేమి పనులు చేస్తావు.

www.apteachers.in

www.apteachers.in

పరిసరాల విజ్ఞానం
6వ తరగతి
టర్మినల్ పరీక్ష భారత్వ పట్టిక

క్ర.సం.	యూనిట్ పేరు	As1	As2	As3	As4	As5	As6	As7	Total
1	మన ఆహారం	1	-	ఆన్ని పాఠ్యాంశాల నుండి	-	-	1	-	2
2	అయస్కాంతంతో ఆటలు	-	01		-	01	-	-	2
3	వర్షం ఎక్కడి నుంచి వస్తోంది	-	01		-	-	01	-	2
4	జంతువులు ఏమి తింటాయి	01	01		-	-	-	01	3
5	పదార్థాలు - వస్తువులు	1	-		-	01	-	01	3
6	ఆవాసం	01	-		-	-	01	-	2+1
7	పదార్థాలను వేరుచేయటం	01	-		-	-	-	01	2
	మొత్తం	**5**	**3**		**1**	**1**	**3**	**3**	**17**

www.apteachers.in